

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కరీంనగర్

శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

ఎములాడలో మార్పు తప్పదా



- 2009నుంచి ఒక్కరికే విజయం
- మార్పు కోరుతున్న ప్రజలు..
- బీఆర్ఎస్‌కు ఎదురుగాలి..
- అమలుకు నోచని హామీలపై అసంతృప్తి
- అభ్యర్థిని మార్చినా అభివృద్ధిపై కుదరని నమ్మకం

నవతెలంగాణ - వేములవాడ :
దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన రాజన్న ఆలయం కొలువుదీరిన వేములవాడ నియోజకవర్గం ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు తప్పదని చర్చలు సాగుతోన్నాయి. 2009 నుంచి గత ఎన్నికల వరకు బీఆర్ఎస్ అభ్యర్థే ఇక్కడ గెలిచారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడి ఆ పార్టీ రెండుసార్లు అధికారం చేపట్టినా.. ప్రత్యేకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించి వరాలు కురిపించినా అనుకున్నంత అభివృద్ధి లేదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆ పార్టీ అభ్యర్థిని మార్చినా ఫలితం లేకుండా పోయే అవకాశాలు ఉన్నాయి.

నత్తనడకన పనులు.. అమలుకు నోచని హామీలు

రాష్ట్రంలో ఏర్పడిన తరువాత మొదటి ఎన్నికల్లో నాటి టీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి ముఖ్యమంత్రిగా కేసీఆర్ 2015 జూన్ 18న మొదటిసారి కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకుని అనేక హామీలు ఇచ్చారు. ప్రతి యేటా వందకోట్ల బడ్జెట్ కేటాయించి ఆగమ శాస్త్రం, శృంగేరి పీఠాధిపతుల సూచన మేరకు దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే వేములవాడ పట్టణ అభివృద్ధి, మిడ్‌మానేరు నిర్వాసితులకు 5లక్షలా 4వేల రూపాయలు, 18 ఏండ్లు నిండిన ప్రతి యువతీ, యువకులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని రాజన్న సాక్షిగా సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి 8 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ఏ ఒక్క హామీ నెరవేరలేదని పట్టణ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేను 2009 నుండి 2018 వరకు వరుసగా గెలిపిస్తూ వస్తున్నా నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ప్రజలు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల, ఎమ్మెల్యేల హామీలు మాటల్లో తప్ప.. చేతల్లో మాత్రం శూన్యమని అంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే దేవాలయ అభివృద్ధిని, పట్టణ అభివృద్ధిని గోడల మీద చిత్రాలు, డిజిటల్ తెరలపై దేవాలయ అభివృద్ధి కళాఖండాలను చిత్రపటాలలో చూపిస్తూ నియోజకవర్గ ప్రజలను, రాజన్న భక్తులను ఊహాలోకంలో తెలియాడేలా మంత్రముగ్ధులను చేస్తూనే

మిగతా 2లో...





సింగరేణిని ముంచిందే కాంగ్రెస్

- ఎద్దు ఎవుసం తెల్వనోళ్లు.. రైతులకు మాయమాటలు
- సాగుకు 3గంటలుకావాల్నా.. 24గంటలుకావాల్నా..?
- బీఆర్ఎస్ సర్కారులో లాభాల బాట..
- కార్మికులకు రూ.వెయ్యికోట్ల వాటా చెల్లింపులు
- రాబోయే రోజుల్లో మరిన్ని పరిశ్రమలు తెస్తాం...
- యువతకు ఉపాధి, ఉద్యోగవకాశాలుపెంచుతాం
- సింగరేణి కార్మికులిచ్చే ప్రోత్సాహాలపై పన్ను ఎత్తేస్తాం...
- ఉద్యమనేత కోరుకంటి మరోమారు గెలిపించండి
- రామగుండం ప్రజాఆశీర్వాదసభలో సీఎం కేసీఆర్

వివరాలు 2లో...

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / గోదావరిఖని
సింగరేణిని ముంచిందే కాంగ్రెస్ పార్టీ. గతంలో సింగరేణిలో వందశాతం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉండేది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు సమైక్యపాలకుల చేతిలో పెడితే వారు కేంద్రం వద్ద రూ.600కోట్ల మారిటోరియం తెచ్చి సింగరేణిలో 49శాతం వాటాను ఇచ్చేశారు. బీఆర్ఎస్ పాలనలో సింగరేణిని రూ.2200కోట్ల లాభాలబాట పట్టించాం. 16 నుంచి 20శాతమే సింగరేణి కార్మికులకు ఉన్న లాభాల వాటాను 32శాతానికి పెంచాం. ఈసారి లాభాలవాటా, దసరా, దీపావళి బోనస్‌ల కింద సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.వెయ్యి కోట్లు పంపిణీ చేశాం. రాబోయే రోజుల్లో కార్మికులకిచ్చే ప్రోత్సాహాలపైనా పన్ను ఎత్తేస్తాం.' అని ముఖ్యమంత్రి కేసీఆర్ వివరించారు. రామగుండం అభ్యర్థి కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభకు వచ్చిన ఆయన ఉద్యమ నేత కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రసంగించారు.

కోరుట్లలో గెలుపెవరిది.?

- ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణే ప్రచార అస్త్రంగా బీజేపీ, కాంగ్రెస్ ప్రచారం
- పసుపు బోర్డు ప్రకటనపై అర్వింద్ ఆశలు
- గల్ఫ్ కార్మికులను, రైతులను నమ్ముకున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీనివాస్
- సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ ధీమా

4లో...



పోస్టల్ బ్యాలెట్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

8లో...

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

సింగరేణిని ముంచిందే కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ఒకప్పుడు తెలంగాణలో తాగు, సాగునీటికి అనేక కష్టాలు ఉండేవని, గోదావరి ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సైతం ఈ పరిస్థితి ఉండేదని అన్నారు. కాళేశ్వరంతో కేవలం ఈ ప్రాంతంలోనే కాకుండా తెలంగాణ అంతటా నీటి కష్టాలను తీర్చామని చెప్పారు. కరెంటు కష్టాలు సైతం తీర్చి 24గంటలపాటు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రమూ చేయనంత సంక్షేమాన్ని బీఆర్ఎస్ చేపట్టిందని, అదంతా కండ్ల ముందే కనిపిస్తోందన్నారు. కంటి వెలుగు ద్వారా రాష్ట్రంలో 3కోట్ల మందికి పరీక్షలు చేసి 80లక్షల మందికి ఉచితంగా కండ్ల అద్దాలు పంపిణీ చేశామన్నారు. ప్రయివేటు దవాఖానాకు పోయి రూ.వేలల్లో ఖర్చు చేసుకునే పరిస్థితిని రూపుమాపి ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా ప్రసవాలు అందించేలా మెరుగుపర్చామన్నారు. కేసీఆర్ కిట్, అమ్మఒడి వాహనాలతో సర్కారు ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరిగిన మాట వాస్తవం కాదా? అని అడిగారు. వ్యవసాయానికి 3గంటల కరెంటు చాలని పీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతున్నాడని, తాము 24గంటల ఉచిత కరెంటు ఇస్తున్నది కనిపిస్తలేదా? అనిప్రశ్నించారు. 3గంటల విద్యుత్‌కు 10హెచ్‌పీ మోటార్లుపెట్టి సాగు చేసుకోవాలని చెబుతున్నాడని, అది సాధ్యమయ్యే పనియేనా? అన్నారు. రైతును రాజు చేయాలనే సాగు పెట్టుబడికి రైతుబంధు ఎకరాకు రూ.10వేలు ఇస్తున్నామని, దాన్ని పుట్టించిందే కేసీఆర్ అని అన్నారు. ధరణిని తీసి బంగాళఖాతంలో వేస్తామని అంటున్న కాంగ్రెస్ తిరిగి పైరవీకారులు, దళారీ వ్యవస్థను తీసుకొచ్చే కుట్ర చేస్తోందని, రైతులు వారి మాయమాటలకు మోసపోయి ఆగం కావొద్దని కోరారు. పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిందేమిటో.. 50ఏండ్లపాలనలో కాంగ్రెస్ చేసిందేమిటో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. తమ అభ్యర్థి చందర్ ఉద్యమకాలంలో 74 రోజులు జైలు జీవితం గడిపారని, ఉద్యమ చరిత్ర ఉన్న కోరుకంటిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆశీర్వాదసభకు గులాబీ దండు డప్పుచప్పుళ్ల మధ్య ర్యాలీగా వేలాదిగా తరలివచ్చారు. సభలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, మాజీ స్పీకర్ మధుసూదనచారి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టీబీజీకేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కౌశికహరి, గోపు అయిలయ్య యాదవ్, మూల విజయారెడ్డి, పిటి.స్వామి సహా పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

రామగుండానికి కేసీఆర్, కేటీఆర్ అభయం

- మెడికల్‌కాలేజీ సహా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాం..
- భవిష్యత్‌లో పరిశ్రమలు సహా ఐటీ ఇండస్ట్రీ తీసుకొచ్చేందుకు హామీ
- రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



పక్కనే ఎల్లంపల్లి ప్రాజెక్టు, పుష్కలంగా వనరులున్నా.. సమైక్యపాలనలో రామగుండం నిర్లక్ష్యానికి గురైందని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో పురోగమించి ఏకంగా మెడికల్‌కాలేజీ సహా ఎన్నో అభివృద్ధి పనులను సాధించిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆశీర్వాదసభలో సభాధ్యక్షునిగా వ్యవహరించిన చందర్ మాట్లాడుతూ నిజాంకాలం నుంచి 70ఏండ్లుగా భూములు సాగు చేసుకుంటున్న రాయదండి, పెద్దంపేటలోని రైతులకు కుర్జాఖమ్మీ భూములు 1018 ఎకరాలకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత కారుణ్యనియామకాలు చేపట్టి 22వేల మంది యువతకు ఉద్యోగాలు ఇప్పించామని చెప్పారు. కాలుష్యానికి నిలయంగా ఉండే రామగుండంలో ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు మెడికల్‌కాలేజీ కూడా తీసుకొచ్చామని తెలిపారు. ఇక్కడ నీళు ,, రైలు మార్గం ఉన్నా.. సమైక్యపాలనలో పరిశ్రమల ఏర్పాటుకు రామగుండం నోచుకోలేదని, ఈ ప్రాంత యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించేందుకు పరిశ్రమలతోపాటు ఐటీ ఇండస్ట్రీని కూడా తీసుకొస్తామని ఇటీవలే మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారని, రామగుండాన్ని దత్తత కూడా తీసుకుంటామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. పెద్దపల్లి వెళ్లే బాధ లేకుండా రామగుండం ప్రజలకు సబ్‌రిజిస్ట్రార్, కోర్టులనూ కూడా ఏర్పాటు చేశామన్నారు. వైఎస్సార్ హయాంలో పక్కనే ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మించినా చుక్కనీరు రామగుండానికి అందేదికాదని, అటువంటిది కాళేశ్వరంతో గోదావరిఖనిని అనుకుని సముద్రాన్ని తలపించేలా గోదావరి మారిందన్నారు. టూరిజం హబ్‌ను తలపించేలా ఇక్కడ పడవపోటీలు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ గోదావరిపై కేబుల్‌బ్రిడ్జి కూడా నిర్మిస్తే మరింతంగా పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందుతుందని సీఎం కేసీఆర్‌ను కోరారు. ఎస్టీపీ నిర్మాణం లేక గోదావరిలో కొంచెం నీళ్లు కలుస్తున్నాయని, దాన్ని ప్రతిపక్షాలు రాద్ధాంతాలు చేశాయని, అయినా అవేమీ పట్టించుకోకుండా రూ.200కోట్లు మంజూరు చేసి చేపట్టిన ఎస్టీపీ పనులూ పూర్తిదశకు చేరుకున్నాయని వివరించారు.

ఎములాడలో మార్పు తప్పదా..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. వీటీడీఏ ఏర్పాటు తప్ప ఆ దిశగా ఏ ఒక్క ఇటుక రాయి పడలేదనే చెప్పొచ్చు. తెలంగాణ ఏర్పాటైన నుండి ఇప్పటివరకు సీఎం కేసీఆర్ రెండుసార్లు వచ్చి రాజన్నను దర్శించుకున్నారు. దేవాలయ పురోగతిపై ఎలాంటి మాట ఊసే లేదు.. స్థానికంగా ఉండాల్సిన ఎమ్మెల్యే లేకపోవడమే అభివృద్ధిలో వెనుకబాటుకు కారణమని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. ఏడు సంవత్సరాల కాలంలో దేవాలయ గుడి చెరువును 35 ఎకరాలు పూడ్చారు తప్ప వేరే అభివృద్ధిని లేదు. దేవాలయ నిధులతోనే బద్ది పోచమ్మ చుట్టూ ఉన్న ఎకరం స్థలం నివాసాలను తొలగించారు.

స్థానికంగా ఉండని ఎమ్మెల్యే..

సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరు నెలలు జర్మనీలో.. మరో ఆరు నెలలు నియోజకవర్గంలో ఉంటారని ఆయనను టూరిస్ట్ ఎమ్మెల్యేగా వేములవాడ నియోజకవర్గ ప్రజలు, ప్రతిపక్ష నాయకులు సంబోధిస్తారు. ప్రజల పక్షాన నిలబడాల్సిన ఎమ్మెల్యే స్థానికంగా లేకపోవడం జిల్లా మంత్రితో సఖ్యత లేకపోవడం ఒక కారణమని ప్రజలు అనుకుంటున్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో జిల్లాకు చెందిన మంత్రి కేటీఆర్ సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలు రెండు కండ్లని... ఇద్దరు ఎమ్మెల్యేలు, అభివృద్ధి తన బాధ్యత వేములవాడని దత్తత తీసుకుంటాను అని హామీలు ఇస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి అని ప్రజలు మంత్రి మాటలను విశ్వసిం చడం లేదని బీఆర్ఎస్ కార్యకర్తలే చర్చించుకుంటున్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఎదురుగాలి వీస్తుందని కార్యకర్తలే మాట్లాడుకుంటున్నారు. పక్కనే ఉన్న సిరిసిల్ల నియోజకవర్గం ఉరుకులు పరుగుల మీద అభివృద్ధి చెందుతుందని..పేరుకే రాజన్న జిల్లా.. అభివృద్ధి అంతా సిరిసిల్లలోనే ఆరోపణలు వస్తున్నాయి.

సిగ్గుపడుతున్న శిలాఫలకాలు..

వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం శిలాఫలకాలు వేసి ప్రారంభించిన పనులు నేటికీ పూర్తికాలేదు. 2009 నుండి వేసిన శిలాఫలకాలలో ఏ ఒక్క పనులు పూర్తి కాలేదని ఆరోపణలు ఉన్నాయి. 2014 జులై 13న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి మధుసూదనాచారి, స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబుతో కలిసి మినీ స్టేడియానికి శంకుస్థాపన చేశారు. సుమారు 9 సంవత్సరాలుగా మినీ స్టేడియం పనులు జరుగుతూనే ఉన్నాయి. అప్పుడు రెండు కోట్ల పదిలక్షలతో అంచనా వేశారు. ఇప్పుడు పనులు పూర్తికావడానికి సుమారుగా ఐదు కోట్లు నిధులు కావాల్సి ఉంది. 2016లో రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ రాజన్నను దర్శించుకొని రెండు వరుసల బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన రాయిని వేశారు. ఒక పక్క పూర్తయినప్పటికీ మరో పక్క వరదలకు



వాగు ఉధృతంగా రావడంతో రెండుసార్లు నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కుప్పకూలింది. 2016లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో ఉండే విధంగా క్యాంప్ ఆఫీసులను ప్రభుత్వం ఏర్పాటుకు పునాది వేశారు. సిరిసిల్లలో ఉన్న క్యాంప్ ఆఫీస్ పూర్తయితే అక్కడి నుండి పరిపాలన సౌలభ్యం కోసం క్యాంప్ ఆఫీస్ నిర్మాణానికి పూనుకున్నారు. వేములవాడ మాత్రం క్యాంప్ ఆఫీస్ పనులు పూర్తికాక బోసిపోయి ఉంది. క్యాంప్ ఆఫీస్ పూర్తి చేసుకోలేని అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రజలకు ఏమి చేస్తారని ఆగ్రహిస్తున్నారు. నంది కమాన్ నుండి వేములవాడకు వచ్చే మార్గంలో సుమారు ఐదు సంవత్సరాల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి పునాది రాయి పడింది. ఆ పనులు పిల్లర్లు, స్లాబ్‌లకే పరిమితమైంది. ఎన్నికల్లో హామీలను ఇస్తూ ప్రజలకు అభివద్ధి అంటే ఏంటో చూపిస్తామని కొత్తగా వాగ్దానాలు, హామీలను గుప్పిస్తున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మార్పుతో అభివృద్ధి జరుగుతుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పౌరసత్వం వివాదంతో ఎమ్మెల్యే అభ్యర్థి మార్పు..

రాష్ట్రంలో, నియోజకవర్గంలో అవినీతి మచ్చలేని నాయకుడిగా స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబుకు పేరుంది. కానీ స్థానికంగా ఉండడని అపవాదు, పౌరసత్వ వివాదం ఉండడంతో పార్టీ అధిష్టానం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు కాదని చల్మెడ లక్ష్మీనరసింహారావుకు టికెట్ కేటాయించారు. ఎమ్మెల్యేను కాదని చల్మెడకు కేటీఆర్ ప్రోత్బలంతో టికెట్ వచ్చేలా చేశారని రమేష్‌బాబు, అభిమానులు, కార్యకర్తలు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే చాలామంది అభిమానులు కాంగ్రెస్, బీజేపీలో చేరారు.

Format - C-1

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 530 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of Indian & Anr).

Name and address of Candidate : **GOGULA RANI RUDRAMA**, Villa No: 18, Indu Aranya Haritha, Thattiannaram, R. R. District.

Name of the Political Party : BHARATIYA JANATA PARTY

Name of Election : Telangana State Legislative Assembly Election - 2023 (General)

Name of Constituency : SIRICILLA - 29

I, **Gogula Rani Rudrama**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

TABLE

		Pending Criminal Cases		Details about cases of conviction for criminal offences	
Sl No	Name of the Court	Case No. and Status of the Case	Section(s) of Acts concerned brief description of offence(s)	Name of Court & date(s)of order(s)	Description of offence(s) & Punishment imposed
a)	FIR No. with name and Address of Police Station Concerned	Cr.No. 594/2022 PS Hayathnagar, Rachakonda	Cr. No. 893/2020 PS Cyber Crime Hyderabad	- NIL -	- NIL -
b)	Case No. with Name of the Court	NOT APPLICABLE	NOT APPLICABLE	- NIL -	- NIL -
c)	Section(s) of concerned Acts/ Codes involved (give No. of the Sections eg. section... of IPC etc.)	Sec. 114, 504, 505 (2) R/W 109 of IPC	Sec. 188 and 269 of IPC Sec. 54 of NDM Act	- NIL -	- NIL -
d)	Brief description of offence	Abetment provoke breach of the peace and public mischief	Breach of Covid Lockdown	- NIL -	- NIL -
e)	Whether charges have been framed (mention Yes or No)	NO	NO	- NIL -	- NIL -
f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	NOT APPLICABLE	NOT APPLICABLE	- NIL -	- NIL -
g)	Whether any appeal/ Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	No	No	- NIL -	- NIL -

I have given full and up-to date information about all pending criminal cases against me and about all cases of conviction.

Sd/- GOGULA RANI RUDRAMA
SIRCILLA-29 CONSTITUENCY

Sd/- SATYASAIRAM SANGEETHAM
ADVOCATE

నవతెలంగాణ
3
రాజన్న సిరిసిల్ల
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

- ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



నవతెలంగాణ - సిరిసిల్ల

శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీఅఖిల్ మహాజన్ అన్నారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్ నగర్, శివనగర్,వెంకంపేట్, పెద్దూర్, అంబేద్కర్ నగర్, నెహ్రు నగర్, గోపాల్ నగర్, గాంధీ నగర్‌లలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ, సీఐలతో కలిసి పరిశీలించి, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా క్రిటికల్ ప్రాంతాల్లో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు, నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు పోకుండా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాల గురి చేసిన భయభ్రాంతులకు గురి చేసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ ఉదయ్ రెడ్డి, సీఐ ఉపేందర్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామానికి చెందిన ఎక్కలదేవి మల్లేశం (31) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. ఎస్ఐ రమాకాంత్ వివరాలమేరకు మృతుడి తల్లి ఎక్కాలదేవి ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు ఫిర్యాదురాలికి ఒక కొడుకు, నలుగురు కూతుర్లు సంతానం కలదని తెలిపింది. తన కొడుకు ఎక్కలదేవి మల్లేశం గురువారం 1గంట ప్రాంతములో హరిదాస్‌నగర్ నుండి ఎల్లారెడ్డిపేటకు తన ద్విచక్రవాహనం టిఎస్235184 గల దానిపై వెళ్లి పని ముగించుకొని సాయంత్రం 5:50 గంటల ప్రాంతములో ఇంటికి ప్రయాణమయ్యాడు. మార్గమధ్యలో పదిర గ్రామ శివారులో గల బ్రిడ్జి వద్దకు రాగా తన కొడుకు నడుపుతున్న ద్విచక్రవాహానికి ఎదురుగా సిరిసిల్ల నుండి ఎల్లారెడ్డిపేట వైపు వస్తున్న ప్యాసింజర్ ఆటో టిఎస్35టి4923 గల దాని డ్రైవర్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గొట్టెం దేవయ్య ఆటోను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి తన కొడుకు ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టాడు. తన కొడుకు తలకు బలమైన రక్త గాయాలు కావడంతో వెంటనే తన కొడుకును సిరిసిల్లలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా డాక్టర్ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు తన కొడుకు చనిపోయాడని తెలిపినారని, డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఎన్ రమాకాంత్ ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అనుమానాస్పదంగా మహిళా మృతి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలోని కల్ నాయక్ తండాకు చెందిన భూక్య లక్ష్మి శుక్రవారం బావిలో పడి మృతిచెందింది. మృతురాలి కూతురు భూక్య శ్రావణి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. భూక్య లక్ష్మి(40) గ్రామశివారులో గల ఒర్రె వద్దకు చేపలు పట్టడానికి వెళ్లి అక్కడ ఉన్న నీటి మడుగులో చీరతో చేపలు పడుతుండగా ప్రమాదవత్తు నీటిలో పడి మునిగిపోయింది. విషయం తెలుసుకున్న శ్రావణి ఫోన్ ద్వారా గ్రామస్తులకు సమచారం ఇవ్వగా నీటిలో మునిగి ఉన్న తన తల్లిని బయటకు తీసి చూడగా ఆమె మృతి చెందినట్టు ఫిర్యాదులో పేర్కొంది. తన తల్లి మరణంపైన ఎలాంటి అనుమానం లేదని దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ ఎన్.రమాకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ - సిరిసిల్ల

శాంతియుత వాతావరణ వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఫ్లాగ్ మార్చ్ ఏర్పాటు చేశామని సీఐ ఉపేందర్ అన్నారు. సిరిసిల్లలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన తర్వాత ఆయన మాట్లాడారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారన్నారు. ధైర్యాన్ని కల్పించడానికి పట్టణంలో జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్‌లు అన్ని ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయుద బలగాలతో కూడిన బీఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్ఐ పోలీస్ సిబ్బంది, బీఎస్ఎఫ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు : ఎస్ఐ సుధాకర్

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలో డీజే నిర్వహించడానికి ఎలాంటి అనుమతి లేదని ఇల్లంతకుంట ఎస్సై డి సుధాకర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం పోలీస్ స్టేషన్లో డీజే యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనుమతి లేనిది డీజేలు ఎవరు పెట్టినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలోనే నిర్వాహకులను బైండోవర్ చేయడం జరిగిందని, బైండోవర్ అతిక్రమించి ఎవరైనా డీజేలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలకు ఎలాంటి ఆటంకం కల్పించిన చట్ట రీత్యా చర్యలు తప్పవన్నారు.

జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు శుక్రవారం శ్రమదానం నిర్వహించారు. కళాశాల ఆవరణలో ప్రహరీగోడలకు ప్రమాదంగా మారిన గడ్డిపొదలు, పిచ్చి మొక్కలను, చెత్త చెదారం తొలగించారు. ఈ సందర్భంగా జాతీయ సేవాపథకం ప్రోగ్రామ్ అధికారి వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతీయ సేవాపథకం ద్వారా లక్షల మంది వాలంటీర్లు సేవలందిస్తున్నారని అన్నారు. ఎన్ఎస్ఎస్ సేవకులుగా శ్రమదానంతో శుభ్రం చేయడం ద్వారా దోమలు, కీటకాల నుంచి రక్షణతో పాటు అంటువ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. సేవాపథకం ద్వారా విద్యార్థులకు సేవాభావంతో పాటు శ్రమవిలువ తెలుస్తుందనీ, ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని, కళాశాలలో జాతీయ సేవాపథకం ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించామని ఇంకా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నిరటి విష్ణు ప్రసాద్, కొడిముంజ సాగర్, ఆర్ గీత, చిలుక ప్రవళిక, అగోలం గౌతమి, బోధనేతర సిబ్బంది ఎండి తాజొద్దిన్, లక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అరవింద్, దేవరాజు, మనోహర్, రాహుల్, వైష్ణవి, వి. భార్గవి, సురేష్‌లు, 20 మంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు జగ్గారావుపల్లి ఎంపీటీసీ రాజీనామా



నవతెలంగాణ - బోయినిపల్లి

మండలంలోని జగ్గారావుపల్లి ఎంపీటీసీ శిరీష మధుకర్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో ఎస్సీ, బీసీలకు సరైన గౌరవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొంతమంది నాయకులు ఒంటెద్దు పోకడలతో కార్యకర్తలను విస్మరిస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్‌ను ఎస్సీ, బీసీలు ఓడగొడతారన్నారు. ఇకనుంచి ఒంటరిగానే ప్రజా సమస్యలపై పోరాడుతానన్నారు.

బీఎస్పీ అభ్యర్థి గోలి మోహన్ రోడ్ షో

నవతెలంగాణ - రుద్రంగి :

మండల కేంద్రంలో బీఎస్పీ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి గోలి మోహన్ శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. ఇందిరా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1500మంది అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ ఇప్పుడు దొరల చేతిలో బందీ అయిందన్నారు. తెలంగాణ ఏర్పడితే మన ఉద్యోగాలు మనకు వస్తాయి, మన నిధులు మనకు ఉంటాయి, మన నీళ్లు మనకు వస్తాయని చెప్పి నమ్మి ఉద్యమం చేసి సాధించుకుంటే కెసిఆర్ దొర కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. కేటీఆర్ వేములవాడ నియోజకవర్గం సీటును 100కోట్లకు అమ్ముకొని బీసీ బిడ్డనైన తనకు అన్యాయం చేశాడని ఆరోపించారు. రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి వస్తే బహుజన బతుకులు మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బహుజన గాయకులు కుంట శ్రీనివాస్, కట్కూరి రమేష్, కట్కూరి శంకర్,సుంచు అనిల్ కుమార్, కాదాసు మహేందర్, గసికంటి అరుణ్, సుంచు హరీష్, కాదాసు అరుణ్, సుమారు రెండు వేల మంది మహిళలు పాల్గొన్నారు.

నాది లోకల్..

బీఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవి శంకర్



నవతెలంగాణ - బోయినిపల్లి

బోయినిపల్లి మండలంలోని మల్కాపూర్, తడగొండ, కోరం, పలు గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. తను బూరుగుపల్లి లో స్థానికంగా అందుబాటులో ఉంటానని, నాది లోకల్ కాంగ్రెస్ బీజేపి అభ్యర్థులు నాన్ లోకల్ అని అన్నారు. తనని గెలిపిస్తే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.తనని అధిక మెజారిటీతో ప్రజలు గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ బీజేపి అభ్యర్థులు మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు. ప్రజలు వారి మాటలు నమ్మకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే కొండయ్య జెడ్పిటిసి ఉమా, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మధుగంటి సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొనుకటి నాగరాజు నాయకులు, అమిత్ రావు, లచ్చిరెడ్డి, అనుముల భాస్కర్, చిఖ్యల సుధాకర్‌రావు, భీమనాథ రమేష్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ చేపట్టాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



నవతెలంగాణ - సిరిసిల్ల

ఈ నెల 30న జరగనున్న ఎన్నికల కోసం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండో రోజు ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రక్రియ నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. కలెక్టర్ వెంట సిరిసిల్ల, వేములవాడ రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్ మధు సూదన్‌లు ఉన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సిరిసిల్ల, వేములవాడ తహశీల్దార్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ సెంటర్ ను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఇది వరకే దరఖాస్తు చేసుకున్న ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేందుకు జిల్లా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
జగిత్యాల
శనివారం | 25 నవంబర్ 2023 | www.navatelangana.com

కోరుట్లలో గెలుపెవరిది..?

- ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణే ప్రచార అస్త్రంగా బీజేపీ, కాంగ్రెస్ ప్రచారం
- పసుపు బోర్డు ప్రకటనపై అర్వింద్ ఆశలు
- గల్ఫ్ కార్మికులను, రైతులను నమ్ముకున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీనివాస్
- సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ ధీమా



నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గంలో ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. దీంతో పోటీలో నిలిచిన అభ్యర్థులకు టఫ్ ఫైట్ తప్పేలా లేదు. గెలుపే లక్ష్యంగా ఆయా పార్టీల అభ్యర్థులు సర్వశక్తులు వొడుతున్నారు. కోరుట్ల నియోజకవర్గంలో వరుసగా బీఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తున్నారు. ఈసారి ఆయన తనయుడు డాక్టర్ సంజయకుమార్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి జువ్వాడి నర్సింగరావు, బీజేపీ నుంచి నిజామాబాద్ ఎంపీ అర్వింద్, ఇండిపెండెంట్‌గా చెన్నమనేని శ్రీనివాస్‌రావు, బీఎస్పీ నుంచి నిషాంత్‌కార్తికేయ పోటీలో ఉన్నారు. దీంతో నియోజకవర్గంలో అభ్యర్థులు విస్తృత ప్రచారం చేశారు.

మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు తనయుడు జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్నారు. గత రెండు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటి చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు మరోసారి బరిలో నిలిచారు. తన తండ్రి రత్నాకర్‌రావు మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని, ఆరు గ్యారంటీలను విస్తృత ప్రచారం చేస్తున్నారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునర్ధరిస్తామని హామీ ఇస్తున్నారు. కోరుట్ల పర్యటనలో కూడా రాహుల్‌గాంధీ షుగర్ ఫ్యాకరీని తెరిపిస్తామని చేసిన ప్రకటనతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీతో కచ్చితంగా ఫ్యాక్టరీ తెరిపిస్తామని రైతులకు భరోసా కల్పిస్తున్నారు. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యేల కొమిరెడ్డి జ్యోతక్క రాములు కుమారుడు కరంచంద్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుజిత్‌రావు ఒక్కటై ప్రచారం చేస్తున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ఆశలు..

సిట్టింగ్ ఎమ్మెల్యే విద్యాసాగర్‌తో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ మూడోసారి గెలిస్తే కోరుట్లలో అత్యధికంగా ఉన్న బీడి కార్మికులకు, మహిళలకు పెన్షన్‌లు ఇస్తామని, పీజీ కాలేజీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

నిజామాబాద్ ఎంపీగా ఉన్న ధర్మపురి అరవింద్ ఈసారి కోరుట్ల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచారు. యువతను ఆకట్టుకొంటూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని రైతుకు హామీ ఇస్తున్నారు. మోడీ ఇచ్చిన పసుపు బోర్డు ప్రకటనను రైతులు నమ్మకపోవడంతో అర్వింద్‌కు ప్రతికూలంగా మారనుంది.

కొన్నేండ్లుగా చెన్నమనేని ట్రస్టు ద్వారా గ్రామాలకు ఉచితంగా మెక్కలు పంచడం, వాటర్‌ప్లాంటును ఏర్పాటు చేయడం, గల్ఫ్ కార్మికులు చనిపోతే వారి చవాలను గ్రామంలోని వారి ఇంటికి చేర్చడం వంటి పనులు చేస్తూన్నారు. ముఖ్యంగా గల్ఫ్ కార్మికులకు బోర్డు ఏర్పాటు చేస్తానని అనడంతో గల్ఫ్ కార్మికుల అండ ఉన్నదని పోటిలో ఉన్నారు. బీఎస్పీ భ్యర్థి నిషాంత్ కార్తికేయ, బడుగు బలహీన ఓట్లతో గెలుస్తానని దీమాలో ఉన్నారు.

ఎన్నికల్లో ఆదర్శంగా ఉండాలి

బీఆర్ఎస్ కోరుట్ల అభ్యర్థి సంజయ్

నవతెలంగాణ-కోరుట్ల

ఎన్నికలలో పోటీ చేసే నాయకులు ప్రజలకు ఆదర్శవంతంగా ఉండాలని కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శుక్రవారం కోరుట్ల బీఆర్ఎస్ క్యాంపు ఆఫీసులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కొందరు నాయకులు రైతులకు మూడు గంటల కరెంట్ ఉంటే సరిపోతుందని, మరి కొందరు మోటర్లకు మీటర్లు పెడుతామని చెబుతున్నారని ఆరోపించారు. కానీ కేసీఆర్ ప్రజలకు అవసరమైయే హామీలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు పని చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గందం గంగాధర్, అన్వర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మాదాపూర్ సర్పంచ్ దారిశెట్టి రాజేశ్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనీల్, సీనియర్ నాయకులు సాయిని రవీందర్, బలిజ రాజరెడ్డి, మాల సంఘ మాజీ అధ్యక్షుడు పసుల క్రిష్ణప్రసాద్, యాటం క్రిష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్

అభివృద్ధికి మారుపేరు కేసీఆర్

కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

నవతెలంగాణ -మెట్‌పల్లి

తెలంగాణ అభివృద్ధికి మారుపేరు సీఎం కేసీఆర్ అని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. శుక్రవారం మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమౌతుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అబద్దాలను ప్రచారం చేస్తూ ఎన్నికల్లో గెలవాలని చేస్తున్నారన్నారు. కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సంజయ్ కుమార్‌ను గెలిపించాలని కోరారు.



సంజయ్‌ని గెలిపించాలని సతీమణి ప్రచారం

నవతెలంగాణ-కోరుట్ల

మండలంలోని సంగెం గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా కల్వకుంట్ల సంజయ్‌ని గెలిపించాలని ఆయన సతీమణి దీప్తి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మా కుటుంబం పని చేసిందన్నారు. ఎమ్మెల్యేగా విద్యాసాగర్‌రావు ఎంతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక మంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ స్వరూప, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సుదవేని భూమ య్య, గ్రామ సర్పంచ్ చెప్యాల నర్స య్య, ఉపసర్పంచ్ సాగరిక శంకర్, పార్టీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.


ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న దీప్తి

కారు గుర్తుకు ఓటేయండి

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలోని 23వ వార్డులో కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి 214, 215 పోలింగ్ బూత్‌ల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే డాక్టర్ సంజయ్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వై నియోజకవర్గ నేత ఓజ్జల శ్రీనివాస్, పుప్పాల వేణుగోపాల్, చరణ్, చందు, తేజ, మహిళలు పాల్గొన్నారు.



గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మల్యాల

మల్యాల మండలంలోని నూకపల్లి, రామన్నపేట, బల్వంతాపూర్, పోతారం గ్రామాలలో చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం గడప గడప కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, వెల్మలక్ష్మారెడ్డి శోభారాణి, ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్, నర్సింహారెడ్డి, స్వామి రెడ్డి, మిర్త్రీ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నేరెళ్ల సతీష్ రెడ్డి, జలంధర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచార కార్యక్రమంలో మేడిపెల్లి సత్యం

బీఆర్ఎస్‌లో చేరికలు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలంలోని సంగంపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు మల్లేశం, ఉపాధ్యక్షుడు బైరి గంగయ్య, 25 మంది నాయకులు గ్రామ శాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పోరండ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దుంపల కరుణాకర్‌రెడ్డి ఎన్నికల ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఎమ్మెల్యేకి అందజేశారు. జగిత్యాల పట్టణంలోని కౌసర్ మజీద్, జామ్ జామ్ మజీద్, నూర్ మజీద్‌ల వద్ద సంజయ్ కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు క్యాధసు నవీన్, ముస్కు నారాయణరెడ్డి, బోడ్ల జగదీష్ ఆల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన కుల సంఘాలు


మద్దతు తెలుపుతున్న పలు సంఘాల నాయకులు

నవతెలంగాణ -కొడిమ్యాల

చొప్పదండి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నల్లగొండ గ్రామంలోని కుల సంఘాలు శుక్రవారం మద్దతు తెలిపారు. మేనేని రాజ నర్సింగరావు సంఘాల ఓటర్లతో ప్రత్యేకంగా మాట్లాడి తమకున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆ గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మసీద్ ఎదుట పోటాపోటి ప్రచారం

నాయకులు, కార్యకర్తల నినాదలతో ఉద్రిక్తం


మజీద్ వద్ద ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల బిస్మిల్లా మజీద్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకొంది. శుక్రవారం ప్రార్థనలు ముగించుకొని బయటకు వస్తున్న ముస్లింలను, స్థానిక ఎమ్మెల్యే, విద్యాసాగర్‌రావు బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పోటా పోటీగా ఓటు అభ్యర్థిస్తూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. మసీద్ వద్ద ఇరువైపులా నిలబడి ప్రార్థనలు ముగించుకొని బయటకి వస్తున్న వారిని తమకంటే, తమకే ఓటు వేయాలన్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని శాంతియుతంగా ప్రచారం చేసుకోవాలని ఇరు పార్టీల నాయకులకు సూచించారు.

c m y k

వకీలుపల్లి మైన్‌లో సోమారపు ప్రచారం

నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి ఆర్జీ-2 పరిధిలోని వకీలుపల్లి గనిలో రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ శుక్రవారం బాయి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణి కార్మికులను ప్రతి ఒక్కరిని కలుస్తూ వజ్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్క సింగరేణి కార్మికులను కలుస్తూతాను గతంలో చేసిన అభివృద్ధిని వివరించి ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో సోమారపు లావణ్య అరుణ్ కుమార్, ములుగురి వీరయ్య, పిడుగు కృష్ణ, రవి నాయక్, జనగామ రాయలింగు, సురేష్ పటేల్, సునీల్ కుమార్, అరవింద్ యాదవ్, కిషోర్, రాకేష్, తాజుద్దీన్, శ్యామ్ రాజ్, కపా సాగర్, యశ్వంత్, కార్తీక్, రాజేష్ నాయక్, అనిల్, నిఖిల్, గాలిపల్లి సంపత్, రాజు, కుమారస్వామి, అభిలాష్, సతీష్, హనుమంతు, కోటేష్, కోట రాజయ్య, లచ్చన్న తదితరులున్నారు.


కార్మికులను కలుసుకుంటున్న సోమారపు సత్యనారాయణ

బీఆర్ఎస్‌లో చేరికలు


పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న పుట్ట మధూకర్

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో యాదవ సంఘం డైరెక్టర్ సల్పాల రాజు, నాయకులు కురిమిండ్ల మహేష్ ఉన్నారు. మంథనిలో బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుంగాని సమ్మయ్య, సింగల్‌విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు


పార్టీలో చేరిన వారితో విజయరమణారావు

నవతెలంగాణ ఓదెల:
ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసారపు ఐలయ్య గౌడ్, గోర్ల కాపర్ల సంఘం గ్రామ అధ్యక్షుడు కిష్టస్వామి, బీజేపీ నాయకులు గుండేటి శంకర్, అసరి ఎర్రయ్య యాదవ సంఘం నాయకుడు గుండేటి శంకర్‌లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయరామ ణారావు మాట్లాడుతూ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో హరిపురం గ్రామంలో భారీ మెజారిటీ రావాలని , కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, సీనియర్ నాయకులు ఏడవెల్లి విజయపాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్, గాజుల శివశంకర్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పీఏసీఎస్ డైరెక్టర్


కండువా కప్పి ఆహ్వానిస్తున్న శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం పీఏసీఎస్ డైరెక్టర్ సముద్రాల వాణి రమేష్ కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కాంగ్రెస్ మంథని అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి శుక్రవారం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థుల క్షేత్ర అధ్యయనం


క్షేత్ర అధ్యయనంలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-ముత్తారం:
శ్రీ కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థులు శుక్రవారం గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం నిర్వహించారు. ముత్తారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో పీఆర్ఏ కార్యక్రమం నిర్వహించి అధ్యయనం చేశారు. మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న 8 మంది విద్యార్థులను కృషి విజ్ఞాన కేంద్రం దత్తత గ్రామాల్లో ఒకటి అయిన ముత్తారం గ్రామానికి కేటాయించారు. విద్యార్థులు మూడు నెలలు రైతులతో మమేకమై వివిధ వ్యవసాయ పనులను రైతుల దగ్గర నేర్చుకుంటూ కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి శాస్త్రవేత్తల సహకారంతో రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, సైంటిస్ట్ వినోద్ కుమార్, ఏఈవో శ్రీలేఖ, ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల యాజమాన్యం, గ్రామ రైతులు, మల్లారెడ్డి విశ్వ విద్యాలయం విద్యార్థులున్నారు.

గాయత్రి విద్యార్థినీలకు

రాష్ట్రస్థాయి పురస్కారం


బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
పెద్దపల్లి శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థి తమవంతు బాధ్యతతో ఒక చెట్టు నాటి భూతలమును కాపాడవలెను అనే అంశంపై నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్నారు. బయోటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థిని కూన పల్లవి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం, జిల్లా స్థాయిలో మొదటి స్థానం, బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని తరణ్ణుం ఖాతున్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం ను సాధించగా సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు బి. వెంకటస్వామి, జిల్లా బాలవికాస్ కోఆర్డినేటర్ భీమవరపు జ్యోతి, జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ వై. హన్మంతరావులు బహుమతి ప్రధానోత్సవం చేశారు.విద్యార్థినీలను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, లెక్చరర్స్ అభినందించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-గోదావరిఖని:
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాదండి బాలన్న ఆధ్వర్యంలో కార్మికులు భారీ ఎత్తున సుమారు 100 మందికి పైగా కార్మికులు మక్కాన్ సింగ్‌కు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి నాయకులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో 29వ వార్డు కార్పొరేటర్ మహంకాళి స్వామి, నాయకులు కలువల లింగస్వామి, గుండబోయిన సదన్ కుమార్ తదితరులున్నారు.

అప్రమత్తంగా ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



నవ తెలంగాణ -పెద్దపల్లి
అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను అధికారులు అప్రమత్తంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించామని అన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి 25 శాతం అదనంగా బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా వీవీ ప్యాట్లు కమిషనింగ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సీహెచ్. మధుమోహన్, తహసీల్దార్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

గెలిస్తే మొదటి సంతకం నిరుద్యోగులకు ఉద్యోగాల మీదనే

కేబీవీఆర్‌పీ రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మన్మోహన్ తమ్మెర

నవతెలంగాణ-గోదావరిఖని:
తాను గెలిస్తే మొదటి సంతకం నిరుద్యోగులకు ఉద్యోగాలపై చేస్తానని కేబీవీఆర్‌పీ రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మన్మోహన్ తమ్మెర అన్నారు. శుక్రవారం కేబీవీఆర్‌పీ రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మన్మోహన్ తమ్మెర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను నుంచి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ ఓట్లు అడగటానికి వచ్చి అమ్మ పెన్షన్ వస్తుందా, పథకాలు వస్తున్నాయా అని అడిగే నాయకులు, కార్యకర్తలు తప్ప అమ్మ బాబుకు జాబ్ వచ్చిందా, పాపకు ఉద్యోగం వచ్చిందా అని అడిగే నాయకులు కార్యకర్తలు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మ్యానిఫెస్టోను అందరికీ వివరిస్తూ లింగాపూర్, కేసీఆర్ కాలనీ, 46వ డివిజన్‌లు ప్రదేశాల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మన్మోహన్ తమ్మెర

నవతెలంగాణ 6
పెద్దపల్లి
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిన కార్పొరేటర్
నగునూరి సుమలత రాజు


కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పార్టీలోకి ఆహ్వానించారు. రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, నాయకులు కౌశిక హరి, గోపు అయిలయ్య యాదవ్ ఉన్నారు.

మ్యానిఫెస్టో కార్డ్స్, కరపత్రాలు, కండువాలు జప్తు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద అనుమతి లేని లేకుండా తరలిస్తున్న ఒక జాతీయ రాజకీయ పార్టీకి చెందిన మ్యానిఫెస్టో కార్డ్స్, కరపత్రాలు, కండువాలు బీఫర్ట్స్ జప్తు చేశామని స్టాటిక్ సర్వేలియన్స్ బృందం ఎఈఆర్ఎమ్‌సీ ఎస్ఎస్‌టీ 3 బి.మునీందర్ తెలిపారు. ఈ జప్తు చేసిన వాటి విలువ 3,740 రూపాయలు ఉంటుందని తెలిపారు. అనంతరం అనంతరం గోదావరిఖని-2 టౌన్ పోలీస్ స్టేషన్‌కి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

గుర్తుతెలియని శవం లభ్యం

నవతెలంగాణ- జూలపల్లి
జూలపల్లి మండలం అబ్బాపురం గ్రామ శివారులో గలడి 83 పెద్ద కాలువలో గుర్తుతెలియని శవం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం మరణించిన వ్యక్తి వయస్సు 45 నుంచి 50 సంవత్సరాలు ఉంటుందన్నారు. శవం కుళ్లిపోయి ఉందని, నలుపు రంగు కాటన్ పాయింట్, ఐదు రకాల రంగు కలిగిన


కాలువలోని శవాన్ని పరిశీలిస్తున్న ఎస్సై వెంకటకృష్ణ

మొలధారం ఉందన్నారు. ఈ వ్యక్తి గురించి ఎవరికైనా ఆచూకీ లభించినచో ఈ కింది ఫోన్ నెంబర్లకు కాల్ చేయగలరని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. 87126 56510, 87126 56513 నంబర్లకు కాల్ చేయమని తెలిపారు. జూలపల్లి ఎస్ఐ వెంకటకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రలోభాలకు లొంగకుండా
ఓటు హక్కు వినియోగించుకోవాలి
హుజురాబాద్ ఏసీపీ జీవన్ రెడ్డి

నవతెలంగాణ ఇల్లందకుంట:
పలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని హుజురాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి అన్నారు. ఇల్లందకుంట మండలం లోని సిరిసేడు గ్రామంలో ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమానికి హాజరైన హుజురాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి


మాట్లాడుతున్న ఏసీపీ

మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఎలక్షన్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

రిజర్వ్‌లో ఉన్న కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ
ర్యాండమైజేషన్ పూర్తి
▸ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



నవతెలంగాణ- పెద్దపల్లి
అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వ్‌లో ఉన్న కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ కట్టుదిట్టంగా పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి రిజర్వ్ కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా రిజర్వ్ కంట్రోల్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, డి.టి.షఫీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-గంగాధర:
గంగాధర మండలంలోని చర్లపల్లి(ఆర్) గ్రామంలోని బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్పీటీసీ పుల్కం అనురాధ నర్సయ్య, బండపల్లి యాదగిరి, పుల్కం గంగన్న ఆధ్వర్యంలో చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తూడి తిరుపతి, నాయకులు బూరుగు లచ్చయ్య, పుల్కం రాయమల్లు, ఎల్లెపు మల్లయ్య, వేల్పుల రాములు, బూరుగు మల్లేశం, దొనుకుంటి అయిలయ్య, పుల్కం నర్సయ్య, ఎల్లెపు నర్సయ్య, తూడి పెద్దిరాజు, పుల్కం రాజయ్య, వేల్పుల లచ్చయ్య, అమిరిశెట్టి మాదన్న, పుల్కం మాదన్న, కుంట మహేష్, అమిరిశెట్టి అశోక్, తూడి రవి, తూడి అంజన్న, బూరుగు రమేష్, బూరుగు మల్లయ్య, తూడి మల్లయ్య, తూడి


కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు

రాజు, తూడి అయిలయ్య, కాస అంజయ్య, తూడి సురేందర్ అమిరిశెట్టి రాజు, మాంకాళి నర్సయ్య తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

బీఎస్పీ సభతో పార్టీలకు వణుకు పుట్టింది
బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
పెద్దపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన ఏనుగు ఘీంకరా సభతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు వణుకు పుట్టిందని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష అన్నారు.శుక్రవారం పెద్దపల్లి, కాసులపల్లి, అప్పన్నపేటకు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, యువకులు కొలిపాక సాగర్, కుంచప్ప అప్ప స్వామి, కాటబోయిన సంపత్, వేమన నరసయ్య, పిట్టల ప్రశాంత్, దామ శంకర్, జంగిలి రాజేందర్, పలువురు నాయకులు బీఎస్పీ పార్టీలో చేరగా వారికి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఉష మాట్లాడుతూ ఏనుగు ఘీంకార సభతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు వణుకు పుట్టిందని, బీఎస్పీ భారీ మెజార్టీతో గెలవబోతుందని ఏనుగు ఘీంకార సభతో ప్రజలు నిర్ధారించారని అన్నారు. బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు అదే ఉత్సాహంతో 30వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్‌లో చురుగ్గా పాల్గొని బీఎస్పీని భారీ మెజార్టీతో గెలిపించాలని


ఓట్లు అభ్యర్థిస్తున్న దాసరి ఉష

కోరారు.అనంతరం పట్టణంలోని పెద్ద మసీదు వద్ద ముస్లిం సోదరులను కలిసి నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు రామిల్ల శారద, పట్టణ ఉపాధ్యక్షుడు మాచర్ల బబ్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండీ. అజీమ్, పెద్దపల్లి జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, బొంకూరి సురేందర్ సన్నీ, పోతనీ పురుషోత్తం, మరిపల్లి సతీష్, ఎండీ. సాదిక్, ఎండీ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన రామగుండం రిటర్నింగ్ అధికారి

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారికి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఎబీఈఎస్ (అబ్సెంటీఓటర్ ఎమర్జెన్సీ సర్వీస్) పోలింగ్ కేంద్రాన్ని రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ శుక్రవారం సందర్శించారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ ఫారం 12డి దరఖాస్తు చేసుకున్న 22 మంది ఎవీఈఎస్ ఉద్యోగులకు గాను, నవంబర్ 24 శుక్రవారం మొదటి రోజు 7 మంది ఉద్యోగులు తమ ఓటును వినియోగించు కున్నారని, మిగిలిన 15 మంది ఉద్యోగులు నవంబర్ 25,26 చివరి తేదిలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు నవంబర్ 25, 26 తేదీలలో ఎన్టీపీసీ టీటీఎస్‌లోని ఈడీసీ ఆడిటోరియంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి

పోస్టల్ బ్యాలెట్ ఫారం12 దరఖాస్తుల ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లలో ఉదయము 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00గంటల వరకు ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించు కోవాలని కోరారు.

తెలంగాణ లేబర్ పార్టీ అభ్యర్థి
గొర్రె రమేష్ ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి గొర్రె రమేష్

నవతెలంగాణ-గోదావరిఖని:
తెలంగాణ లేబర్ పార్టీ రామగుండం అభ్యర్థి గొర్రె రమేష్ ఆర్ఎఫ్‌సీఎల్ మెయిన్ గేట్ వద్ద శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. టీవీ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఆర్ఎఫ్‌సీఎల్ కార్మికులను కోరారు. తనను గెలిపిస్తే ఆర్ఎఫ్‌సీఎల్‌లో జరిగిన ఉద్యోగాల కుంభకోణం అవినీతిపై సీబీసీఐడీ ఎంక్వయిరీ చేయించే విధంగా కృషి చేసి, దళారులు మింగిన 50 కోట్లు కక్కిస్తానని హామీ ఇచ్చారు. ఎలాంటి పదవి లేకుండా కరెంటు సౌకర్యం,నీటి సౌకర్యం, విద్య వైద్య సౌకర్యాల కోసం గతంలో అనేక ఉద్యమాలు చేసి అనేక సమస్యల పరిష్కారం చేయడం జరిగిందన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో గొర్రె అఖిల్ వర్మ, ఇరికిల్ల రాములు, పాత మోహన్, దర్శనాల రాజయ్య, బండి శ్రీకాంత్, నాయిని గట్టయ్య, జక్కం కవిత, రాజేం దర్, సీహెచ్. మోహన్ బాబు, విష్ణు, మనోజ్, తనీష్, ఆరెపల్లి కొండయ్య, ఉప్పులేటి హనుమంతు, కొడిపల్లి దుర్గయ్య, రాజరత్నం, పొన్నం రజిత, పెండ్లి కుమారి, కోము రయ్య, రాజేశ్వరీ, మల్లేశ్వరీ, కొమురమ్మ, రాజ కుమారి, హనుమంతమ్మ,తదితరులున్నారు.

గడపగడపకు ప్రచారం

నవతెలంగాణ-జూలపల్లి
మండల కేంద్రంలో శుక్రవారం బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు ప్రజల హక్కు అని తీన్మార్ మల్లన్న టీం జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్ గడప గడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీసీలు 60 శాతం ఉండగా, దొరలకు రెడ్లలకు ఎక్కువ ఎమ్మెల్యే సీట్లను కట్టబెడుతున్నారని అన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE AT PEDDAPALLI
I.A.NO. 114 OF 2022
IN
U/R. A.S.NO. OF 2023
Between:
Kasarla Raghaveeraiah and others
...Petitioners/ Appellants
AND
1. Bhattu Budamma
Respondent No.7
2. Rapalli Vijramma
.. Respondent No.11
To
1. Battu Bhoodamma, W/o. Mallaaih, Age: 75 years, R/o. Kachapur, V/o. Julapalli mandal, Pedddapalli District. (Respondent No.7)
2. Rapalli Vijramma, W/o. Narsaiah, Age: 66 years, R/o. Mangalapalli, V/o. Peddapalli Mandal and district. (Respondent No.11)
Whereas, the Petitioners/ Appellants have filed the above I.A.No. 114 of 2022 Under Sec.5 of limitation act in unregistered Appeal Suit. The above named Respondents No.7 and 11 notices not being served. The Hon'ble court Ordered the Notices upon the Respondents No.7 and 11 through the Paper Publication.
Therefore, take notice that the above Petition is stands posted on 29-11-2023 for your appearance in person or through Advocate to file Counter if any, in case of failure to apear on the said date at 10-30Am before the court mentioned above, the matter will be heard and determined in your absence according to law.
(BY ORDER OF THE COURT)
Sd/-
(G. MALLA REDDY)
Advocate, Peddapalli.

నవతెలంగాణ
నవతరం తెలుగు దినపత్రిక
7
కరీంనగర్
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

మోడల్, మహిళా పోలింగ్ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలి

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - భగత్‌నగర్

పోలింగ్ రోజున మహిళా, మోడల్ పోలింగ్ కేంద్రాలను అందంగా తీర్చిద్దాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డిఆర్డిఓ, డిడబ్ల్యుఓ, ఎంపిడిఓలతో పోలింగ్ కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొదటిసారి ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చే యువత కోసం ఓటు ప్రాధాన్యాన్ని తెలిపే వాల్ రైటింగ్, చిత్రాలను ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో వివిధ పార్టీలకు చెందిన రంగులు, నమూనాలు లేకుండా జాగ్రత్తపడాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మహిళా, మోడల్ పోలింగ్ కేంద్రాలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించాలని, ముగ్గులను వేయించాలని, ముఖ్యంగా మహిళా సాధికారత, గృహహింస నిరోధక చట్టాలు, విద్యకు సంబంధించిన పోస్టర్లు, వాల్ పేయింటింగ్‌లు, కొటేషన్లను ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేకంగా సెల్ఫి పాయింట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కచ్చితంగా మంచినీరు, ఫర్నీచర్, విద్యుత్ లైట్లు ఉండేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీలత, ఇన్‌చార్జి సీఈఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

'విజయభేరి సభతో కాంగ్రెస్‌లో ఉత్సాహం'



నవతెలంగాణ - ఇల్లందకుంట : కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన విజయభేరి సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వచ్చిందని పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందకుంట మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వచ్చారని చెప్పారు. విజయభేరి సభను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.మండలంలోని అనేక మంది ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. నవంబర్ 30న ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తెలంగాణ రాష్ట్రంలో, హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి బీఆర్ఎస్ పార్టీ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలందరూ సిద్ధమయ్యారని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

నవతెలంగాణ - శంకరపట్నం : కోతి అడ్డు రావడంతో బైక్‌పైనుంచి కిందపడి మహిళకు గాయాలయ్యాయి. మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన నరెడ్ల సారిక (32) తన భర్త రమేష్‌తో కలిసి బైక్ మీద వెళ్తుండగా కేశవపట్నం హైవే ఆర్ఎంపి భవన్ దగ్గర కోతి అడ్డు రావడంతో అదుపుతప్పింది. మహిళ కిందపడడంతో తలకు, కాళ్లకు తీవ్రగాయాలు కాగా భర్త రమేష్ 108కి ఫోన్ చేయడంతో సిబ్బంది ఈఎంటి సతీష్‌రెడ్డి, పైలెట్ కాజా ఖలీల్‌ఉల్లా సంఘటన స్థలానికి చేరుకొని బాధితురాలికి ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు.

వాహనాలు తనిఖీ

నవతెలంగాణ - ఇల్లందకుంట : ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామం శివారులో చెక్ పోస్ట్ వద్ద ఎంపీడీవో శంకర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మండల రెవెన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

వాగేశ్వరిలో ఉచిత ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలో రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మెడికవర్ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం, మహిళలకు ఆరోగ్యంపై ప్రత్యేకమైన అవగాహన సదస్సును నిర్వహించారు. డాక్టర్ ప్రతిష్టారావు హాజరై వైద్య పరీక్షలు చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు సిహెచ్.ప్రకాష్‌రెడ్డి, వినోద్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రామకృష్ణ, శ్రావణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రేఖభాయి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ - రామడుగు : మండలంలోని దేశరాజుపల్లి, గోపాలరావుపేట, వెదిర, వెలిచాల, దత్తోజిపేటతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను, అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసిలు, నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పరామర్శ



నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన సీనియర్ రిపోర్టర్ ఏబూసి సంపత్ తండ్రి ఏబూసి రాజమల్లు నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ పొన్నగంటి సారంగం, ఏబూసి కొమురయ్య, ఏబూసి ఓదెలు, మొండయ్య, సంపత్, సమ్మయ్య ఉన్నారు.

కొండగట్టు అంజన్నకు ముడుపు కట్టిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ - రామడుగు : రాష్ట్రంలో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ భారీ మెజారిటీతో గెలువాలని కొండగట్టు అంజన్నకు ముడుపు కట్టి వేడుకున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో గోపాలరావుపేట ఏఎంసి డైరెక్టర్ బత్తిని తిరుపతిగౌడ్, సింగిల్విండో డైరెక్టర్ కొత్తూరు నారాయణ, వన్నారం గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, విద్యార్థి నాయకుడు సమీర్ మహమ్మద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత



నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలో మహాత్మానగర్ గ్రామంలోని గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం తాగునీటిని వసతి కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత విద్యా అభ్యసించి జర్మనీలో ఉద్యోగం చేస్తున్న గాదె విజయ వెంకటపతి దంపతుల కుమారుడు వంశీకృష్ణ, కోడలు రూ.40వేలతో ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల వారు దాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజభాను చంద్రప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు 3రోజులు సెలవు

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా మూడు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ సెక్రటరీ గుగులోతు రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శని, ఆది వారాలు మార్కెట్‌కు సాధారణ సెలవులు కాగా సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. తిరిగి ఈ నెల 28న మార్కెట్ పునః ప్రారంభం అవుతుందని కాబట్టి రైతులు గమనించి సహకరించాలని తెలిపారు.

FORMAT C-1

(for Candidate to publish in News paper, TV)

Declaration about Criminal Cases:

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors Vs Union of India & Anr.)

Name of the Candidate : KAVVAMPELLY SATYANARAYANA
Name of the Political Party : Indian National Congress
Name of Election : Member of Legislative Assembly
Name of Constituency : MANAKONDUR-30 (SC)

I, **KAVVAMPELLY SATYANARAYANA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal cases antecedents:

Pending Criminal Cases				Details about cases of conviction for criminal offences.	
Sl. No	Name of the Court	Case No. and Status of case	Sections(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) punishment imposed.
1.	IV Addl. JMFC (Excise) KNR	Cr. 213/2017 PS LMD THIMMAPUR	147, 341 R/w 149 of IPC	NOT APPLICABLE	NOT APPLICABLE
2.	IV Addl. JMFC (Excise) KNR	Cr. 349/2018 PS MANAKONDUR	341, 188, 171-H IPC	NOT APPLICABLE	NOT APPLICABLE
3.	II Addl. JCJ-KNR	Cr.325/2020 PS KARIMNAGAR-I TOWN	188, 353, R/w 34 IPC	NOT APPLICABLE	NOT APPLICABLE
4.	PRL. JCJ-Rajanna Siricilla	Cr. 315/2020 PS RAJANNA SIRICILLA TOWN	143, 147, 269, 270, 341, 353 IPC	NOT APPLICABLE	NOT APPLICABLE
5.	II Addl. JCJ-Huzurabad	Cr. 121/2021 PS ELLANDAKUNTA	188 IPC, 51(B) DISASTER MANAGEMENT ACT	NOT APPLICABLE	NOT APPLICABLE
6.	PRL. JCJ-Karimnagar	Cr. 67/2022 PS GANNERUVARAM	143, 147, 341, 427, 506, R/w 149 IPC	NOT APPLICABLE	NOT APPLICABLE
7.	PCR Court (KNR)	Cr. No.192/2023 PS II-TOWN KARIMNAGAR	353, 153, r/w 34 IPC	NOT APPLICABLE	NOT APPLICABLE

In the case to council to states or election to Legislative council by MLAs, mention the election concerned in place of name of Constituency.

Sd/- Dr. KAVVAMPAELLY SATYANARAYANA

Format C-7

(for political parties to publish in the newspapers, social media platforms & website of the party) Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates.

(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition (C) no. 2192 of 2018 in WP((A no.536 of 2011)

Name of Political Party : ALL INDIA FORWARD BLOC
Name of the Election : LEGISLATIVE ASSEMBLY
Name of State/UT : TELANGANA STATE
1)Name of the Constituency : 26-KARIMNAGAR ASSEMBLY CONSTITUENCY
Name of the candidate : AMBATI JOJI REDDY

Sl.No.			
1		Criminal antecedents	
	a.	Nature of the Offences	a) Offence Under Sec. 153, 505(b), 504 of IPC, Police Station 1 town, Karimnagar, vide FIR No.231 of 2023.
	b.	Case no.	a) CC No.934 of 2023.
	c.	Name of the Court	a) IInd Addl. JMFC, KARIMNAGAR
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	No
2	a.	Nature of the Offence	a) Offence Under Sec.420,468,471,336 R/w Sec.34 of IPC, Police Station, Varni, vide FIR No.187 of 2015.
	b.	Case no.	a) Crime No.187 of 2017.
	c.	Name of the Court	a) Addl. JMFC, BODHAN
	d.	Whether charges have been framed or not (Yes/No)	YES
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	No
3		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is fighting on behalf of Ryths and Labours for their legal rights and well known Public Leader.

Sd/-
AMBATI JOJI REDDY
ALL INDIA FORWARD BLOC

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - రామడుగు



మండలంలోని వన్నారం, కొక్కెరకుంట గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొక్కెరకుంట సింగిల్‌విండో వైస్ చైర్మన్ సుధగోని రాజు, మాజీ వైస్ చైర్మన్ శంకరయ్య,సింగిల్ విండో డైరెక్టర్లు వేముండ్ల రాజు, న్యాత లక్ష్మిమల్లయ్య, సుధగోని నారాయణ, పులి మల్లేశం, పులి రాజు, నాగేంద్ర, బాసవేణి మధుసూదన్ చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వన్నారం ఎంపీటీసీ జవ్వాజి హరీష్, పార్టీ అధ్యక్షుడు బొమ్మెరవేణి తిరుపతి, కనుకయ్య, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ - హుజురాబాద్



బీఆర్ఎస్, బీజేపీ, వైఎస్ఆర్సిపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు సింగపూర్ గ్రామంలోని స్వగృహంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అధికారంలోకి రాగానే ప్రతి హామీని నెరవేర్చేందుకు పాటుపడతానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు చందమల్ల బాబు, దుబాసి బాబు, టేకుల శ్రావణ్, విఆర్ గౌడ్, చందమల్ల నరేష్, తదితరులు ఉన్నారు.

ఎళ్లవేలలా ప్రజలకు తోడుంటా..

ఏడుసార్లు గెలిచిన ఈటల ఇక్కడ ఏం చేశాడు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు

నవతెలంగాణ - హుజురాబాద్



'ఇక్కడే పుట్టానని ఈ మట్టి బిడ్డనని మీ కష్టాలలో తోడుంటా' అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శివాలయం వద్ద కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ తనను మీలో ఒక్కడిని మీ ఇంట్లో కొడుకు లాగా ఆదరించాలని.. మీతో పాటు మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు పది సంవత్సరాలుగా ప్రజలకు చేసింది ఏందని ప్రశ్నించారు. మ్యానిఫెస్టో రూపొందించిన తర్వాత మేము నిర్ణయించిన 500 గ్యాస్ సిలిండర్ ధరను 400కి ఇస్తాను అనడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని సిలిండర్ ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చింది ప్రశ్నించారు. మాటిచ్చి నెరవేర్చే తత్వం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని మీ ఇంటికి చేర్చేబాధ్యత తీసుకుంటానని మాట ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇంటికి అందిస్తామని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ఆయన అన్నారు.

ఏడుసార్లు గెలిచి ఈటల ఏం చేశాడు..

హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఏడు సార్లు గెలుపొంది రెండుసార్లు మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రణవ్‌బాబు ప్రశ్నించారు. మూడేళ్ల క్రితం వచ్చి నన్ను చంపుకుంటారో.. సాదుకుంటారో... అని సెంటిమెంటు ప్రజల్లో రగిలించితే ప్రజలు పోనీలే అని మళ్లీ గెలిపిస్తే ఈటల రాజేందర్ ఆ అవకాశాన్ని వినియోగించుకోలేదని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఒక్క రూపాయి సైతం తీసుకురాలేదని ఆరోపించారు. కనీసం ఆయన సొంత మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని సైతం పూర్తి చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొల్లు బాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వై.పుష్పలత, నాయకులు గూడూరు స్వామిరెడ్డి, కె.శీను, తోట రాజేంద్రప్రసాద్, బాబు, నరేష్, సూర్య కిరణ్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

నవతెలంగాణ - భగత్‌నగర్



పోస్టల్ బ్యాలెట్ కోసం సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటును పోలీస్ సిబ్బంది వినియోగిస్తున్న తీరును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ రోజున విధుల్లో ఉంటు ఓటుహక్కును వినియోగించుకోలేని దాదాపు 13 విభాగాలకు చెందిన వారికి 12 డి ద్వారా పోస్టల్ బ్యాలేట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకునే వెసులుబాటును భారత ఎన్నికల సంఘం కల్పించిందని అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు చెందిన పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ కోరకు సమర్పించిన ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, డిక్లరేషన్ ఫారమ్‌లపై కచ్చితంగా గెజిటెడ్ అధికారి సంతకం ఉండేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్ఓ పవన్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, సిపిఓ కొమరయ్య, కలెక్టరేట్ ఏఓ సుధాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మీకు తెలుసా..

ఎన్నికల సిరా ఎక్కడ తయారవుతుంది?

నవతెలంగాణ - సిరిసిల్ల : నకిలీ ఓట్లను నిరోధించేందుకు ఎడమ చూపుడు వేలుకు పోలింగ్ బూతులలో నేరేడు రంగులో ఉన్న సిరా పూస్తారు. దీనిని భారత ఎన్నికల సంఘం పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేస్తుంది. ఎన్నికల సమయంలో వాడే సిరాను కర్ణాటకలోని మైసూర్‌కు చెందిన మైసూర్ పెయింట్స్ అండ్ వార్నీస్ కంపెనీ తయారు చేస్తుంది. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగితే అక్కడికి అదే కంపెనీ నుంచి సిరా పంపిణీ చేస్తారు. ఇదే కాకుండా ప్రపంచవ్యాప్తంగా 29దేశాలకు దీనిని ఎగుమతి చేస్తుంటారు. ఈ కంపెనీని మైసూర్ మహారాజు వల్మాడి కృష్ణరాజ వడయార్ స్థాపించారు. స్వాతంత్ర్యానికి పూర్వం మైసూర్ రాజవంశం ఆధీనంలో ఉండేది. తర్వాత కంపెనీని కర్ణాటక ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది ఓటర్లు పలుమార్లు ఓటు వేయకుండా బోగస్ ఓటర్ల నియంత్రణకు కేంద్ర ఎన్నికల సంఘం చెరిగిపోని గుర్తుని వేలిపై వేయాలని నిర్ణయించింది.



1962లో చెరిగిపోని సిరాను ఉత్పత్తి చేయాలని కేంద్రం నిర్ణయించింది. నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీస్ ఫార్ములాతో సిరా ఉత్పత్తి బాధ్యతను ఈ కర్మాగారానికి అప్పగించారు. నేరేడు రంగులో ఉండే సిరాలో 7.25శాతం సిల్వర్ నైట్రేట్ ఉన్నందున వెంటనే చెరిగిపోదు. మొదట్లో ఎడమ చేతి వేలిపై సిరా చక్కని పెట్టేవారు. 2006 ఫిబ్రవరి నుంచి ఓటర్ల ఎడమచేతి వేలు గోరుపై సిరాను గీతగా పెడుతున్నారు. ఈసారి తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల సిరా సీసాలను సరఫరా చేస్తున్నారు. ఒక్కో సీసా సిరాను గరిష్టంగా 700మందికి వేయవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం.. ఆందోళనలో రైతులు



నవతెలంగాణ - ఇల్లందకుంట : ఇల్లందకుంట మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో పేరుకుపోయింది. అకాల వర్షం కారణంగా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పది రోజుల నుండి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లు తీసుకువచ్చామని ధాన్యం ఆరిన తర్వాతనే కొనుగోలు చేస్తామని అధికారులు అంటున్నారు. వరి ధాన్యం కుప్పలు పోసిన రైతుల అందరం చిన్న, సన్నకారు, కౌలు రైతులమేనని, ఆరు మాసాలు కష్టపడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చామన్నారు. ఈ అకాల వర్షం కారణంగా ధాన్యం కొట్టుకపోతుందేమోనని భయంతో నిన్నటి నుండి ఐకెపి సెంటర్‌లోనే ఉంటున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ రాజ్యలక్ష్మి

నవతెలంగాణ - తిమ్మాపూర్



ముఖ్య అతిథిని సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

మండలంలో ఎల్ఎండి కాలనీలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు 2023 అవగాహన సదస్సును కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోల్ డిపార్ట్మెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మితో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందుల ప్రాముఖ్యతను, వాటి ఆవశ్యకతను వివరించారు. ప్రతి మందుల షాపులో తప్పనిసరిగా ఫార్మసిస్టు ఉండాలని, రోగులకు సరియైన సూచనలు ఇవ్వాలని, కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఇటువంటి సదస్యులను తమ ఎదుగుదలకు ఉపయోగించుకోవాలని, తద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా సేవలందించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఔషధ వినియోగం, వాటి దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండాలని అనవసరమైన ఔషధ వాడకాన్ని నియంత్రించాలని కోరారు. అనంతరం ఈ సంవత్సరం ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామనర్సింహరెడ్డి, కళాశాల ఆచార్యులు అప్పారావు, రవిందర్‌రెడ్డి, రాంప్రసాద్, చంద్రమౌళి, ధనుంజయ్ పాల్గొన్నారు.

'ఎన్నికల కోసమే బీజేపీ ఎస్సీ వర్గీకరణ నాటకం'

నవతెలంగాణ - హుజురాబాద్



అధికారంలో ఉన్నా ఇన్నిరోజులు వర్గీకరణ బిల్లును తొక్కి పెట్టిన బీజేపీ ప్రభుత్వం.. ఇప్పుడు రాష్ట్రంలో ఎన్నికల్లో లబ్ది పొందడానికే మంద కృష్ణను అడ్డుపెట్టుకొని వర్గీకరణ పేరుతో నాటకం ఆడుతుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ అన్నారు. శుక్రవారం ఆయన హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం 9 సంవత్సరాలుగా అధికారంలో ఉండి ఎస్సీ వర్గీకరణ ఎందుకు చేయలేదని అన్నారు. ఎన్నికలు రావడంతో ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. బీజేపీ చేస్తున్న కుటిల ప్రయత్నాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు. ఎస్సీలు అభివృద్ధి చెందారంటే అంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లేనని చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, బీసీ సెల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కుర్ర శ్రీనివాస్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎర్ర రవి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖో ఖో క్రీడలకు తేజస్ విద్యార్థులు

నవతెలంగాణ - కొత్తపల్లి



విద్యార్థులను అభినందిస్తున్న తేజస్ విద్యాసంస్థల అధినేత సీహెచ్.సతీష్‌రావు

ఈ నెల 23న సెయింట్ జాన్స్ స్కూల్‌లో జరిగిన అండర్-19 జిల్లా స్థాయి ఖోఖో క్రీడలలో తేజస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఓ.రాజు, ఎస్.రిషిక్, పి.నందకిషోర్ విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వీరిని తేజస్ విద్యాసంస్థల అధినేత సీహెచ్.సతీష్‌రావు అభినందించారు.

ముంచుకొస్తున్న గడువు

- పార్టీల ముమ్మర ప్రచారం
- అగ్రనేతలతో బహిరంగ సభలు



నవతెలంగాణ-జగ్గిత్యాల

అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు మరో నాలుగు రోజుల్లోనే ముగియనుండటంతో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రధాన పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఇప్పటికే అధినేతల సభలు, రోడ్‌షోలతో పాటూ ఇంటింటి ప్రచారం నిర్వహించిన పార్టీలు మిగిలిన ఈ కాలంలోనూ పార్టీ అగ్రనేతలను రప్పించి భారీ సభలను ఏర్పాటు చేయబోతున్నాయి. ప్రలోభాల తెరను తీయడానికి అన్ని పార్టీలు రంగం సిద్ధం చేసుకుంటు న్నాయి. సర్వేల ద్వారా నియోజకవర్గాల్లో తాజా పరిస్థితులను అంచనా వేసుకుంటూ వలస ఓటర్లు, సామాజిక వర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు, గెలుపోటములను ప్రభావితం చేసే నాయకుల కొనుగోలు తదితర ప్రక్రియలతో గెలుపు కోసం ఏ ఒక్క అవకాశాన్నీ విడవకుండా ముందుకు సాగుతున్నారు.

ఇంటింటి ప్రచారంపైనే దృష్టి..

జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు ధర్మపురి, కోరుట్లల్లో ముగిసింది. ఇక జగిత్యాల నియోజకవర్గంలో ఈనెల 26 బహిరంగ సభ ఉంది. అధికార బీఆర్ఎస్ అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు ఆయా నియోజకవర్గాల్లో ఇంటింటి ప్రచారంపై దృష్టి సారించారు. ఇప్పటికే గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ పోలింగ్ బూత్‌ల వారీగా పార్టీ పరిస్థితిపై నిత్యం సమీక్షిస్తు న్నారు. పగలు ప్రచారం, రాత్రి గెలుపోటములను ప్రభావితం చేసే వర్గాలతో మంతనాలు, పోల్ మేనేజ్‌మెంట్‌పై ముఖ్య నాయకులు, అంతరంగికులతో చర్చలు జరుపుతు న్నారు. ప్రధానంగా పోలింగ్‌కు రెండు రోజుల ముందు వరకే ప్రతి కార్యకర్త పోలింగ్ బూత్‌లోని ప్రతి ఓటరును సుమారు నాలుగైదు సార్లు వ్యక్తిగతంగా కలిసి ఓట్లను అభ్యర్థించే విధంగా అభ్యర్థులు సమాలోచనలు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితు లను తమకు అనుకూలంగా మలచుకుంటూ కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో ముమ్మర ప్రచారం చేస్తోంది. ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రచారం నిర్వహించగా.. రానున్న రోజుల్లో పలువురు ప్రముఖుల ను ప్రచార రంగంలో దించనుంది. మరోవైపు సీనియర్ నేతలు ఆయా నియోజకవర్గాల్లో రోడ్‌షోలు, సభల ద్వారా ప్రచారం చేస్తున్నారు. సంస్థాగతంగా పార్టీ బలంగా ఉండటం, అధికార పార్టీ నుంచి చేరికలు భారీగా రావడంతో నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో అధికారంలోకి వస్తే తాము అమలు చేయబోయే హామీలతో పాటూ ప్రభుత్వ వ్యతిరేకతపైన బలంగా ప్రచారం చేస్తున్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఉన్న ముఖాముఖీ పోటీని త్రిముఖ పోటీగా మార్చడానికి జిల్లాలోని రెండు నియోజకవర్గాల బీజేపీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్నారు. జగిత్యాల, కోరుట్ల లాంటి చోట్ల వీలైనన్ని ఎక్కువ ఓట్లు సాధించేలా పార్టీ అగ్రనేతలను ప్రచార రంగంలోకి దించుతున్నారు. ఇప్పటికే అమిత్‌షా కోరుట్లలో పర్యటించారు.

అకాల వర్షంతో నిలిచిన ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-రాయికల్

ఆకాశంలో మబ్బులు పడితే చాలు అన్నదాతల గుండెల్లో గుబులు పుడుతుంది. ఆరబెట్టిన ధాన్యం కాస్త వర్షానికి తడిసి ముద్ద అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయికల్ మండలంలో శుక్రవారం ఉదయం కురిసిన అకాల వర్షానికి వరి ధాన్యం తడిసిందని, మ్యాచర్ రావాలంటే మరో వారం రోజులు ధాన్యాన్ని ఆరబెట్టాల్సి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం నిల్వలపై సంబంధిత అధికారులను నవతెలంగాణ వివరణ కోరగా మండలంలోని కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మైతాపూర్, మూటపల్లి, రామోజీపేట్, శివాజీ నగర్, కొత్తపేట్, రాయికల్ పట్టణంలోని కొనుగోలు కేంద్రాల్లో సుమారుగా 48000 క్వింటాళ్ల వరి ధాన్యం నిల్వ ఉందని వాతావరణం అనుకూలించి, మిల్లర్లు సహకరించి లారీలు అందుబాటులో ఉంటే 20 రోజుల్లో ధాన్యం కొనుగోలను పూర్తి చేయవచ్చని సీఈవో రవి తెలిపారు. సెర్ప్ కొనుగోలు కేంద్రాలైన ఆలియానాయక్ తాండ, అయోధ్య, భూపతిపూర్, ధావన్‌పల్లి, ఇటిక్యాల, కట్కాపూర్, రామారావు పల్లె, వస్తాపూర్ కేంద్రాల్లో సుమారు 60000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుకు రావచ్చని ఇప్పటివరకు 11,5 14 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు జరిపినట్టు సెర్ప్ ఏపీఎం చక్రవర్తి తెలిపారు.



కవర్లపై నిలిచిన వర్షపునీరు



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం



ప్రచారం చేస్తున్న సీపీఐ నాయకులు

కాంగ్రెస్‌కు మద్దతుగా సీపీఐ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సీపీఐ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని సీపీఐ కార్య కర్తలు, నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగ్‌రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నామని సీపీఐ నాయకుడు ఉస్మాన్ తెలిపారు.

మండలంలో హోమ్ ఓటింగ్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం అర్హులైన వృద్ధులు, వికలాంగుల కోసం ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ చేపట్టింది. మండలంలో అధికారులు వృద్ధులు, వికలాంగుల దగ్గరకు వెళ్లి హోమ్ ఓటింగ్‌లో భాగంగా వారికి ఓటు వేయించారు. మండల పరిధిలో వృద్ధులతో 93 ఓం ఓట్లు వేసినట్టు తహసీల్దార ప్రసాద్ తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో అంగవైకల్యం ఉండి లేవలేని స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధులు

కోనాపూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ- కొడిమ్యాల

మల్యాల మండలంలోని కోనాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి

జై భారత్ రాష్ట్ర అధ్యక్షుడు జుంబర్తి నర్సయ్య



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కోరుట్ల

నోటుకు ఓటు అమ్ముకుంటే ఐదేండ్ల భవిష్యత్ అధోగతే అని జై భారత్ రాష్ట్ర అధ్యక్షుడు జుంబర్థి అంజయ్య అన్నారు. వాల్ పోస్టర్‌ను జై భారత్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటును అమ్ముకోకుండా నిజాయితిగా మంచి నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖదిజ్ఞాసి లోక్‌నాథ్, సత్యనారాయణ, సుధాకర్, జుంబర్తి విరాట్, పట్టణ జైభారత్ సభ్యులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

కేంద్ర ఎన్నికల పరిశీలకులు బసవరాజేంద్ర



పుష్పగుచ్చం అందజేస్తున్న సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ-జగిత్యాల

ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ఎన్నికల పరిశీలకులు బసవ రాజేంద్ర అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో కేంద్ర ఎన్నికల పరిశీలకులు బసవ రాజేంద్రను తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిశారు. సీనియర్ సిటీజన్లు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారి ఎం.డి.వకీల్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్‌కుమార్, కార్యదర్శి గౌరిశెట్టీ విశ్వనాథం, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్‌రావు, సయ్యద్ యూసుఫ్, ఎండీ ఎక్బాల్, బొల్లం విజయ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-రాయికల్

రాయికల్ పట్టణానికి చెందిన జుంజురి సంధ్య వివాహానికి శుక్రవారం విశ్వశాంతి హైస్కూల్ కరస్పాండెంట్ మచ్చ గంగాధర్ రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు లేని నిరుపేద అయిన సంధ్యకు దాతలు ముందుకు వచ్చి వివాహానికి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామజిక సేవకులు కడకుంట్ల జగ దీశ్వర్, చింతకుంట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.